# India-Bangladesh Foreign Office Consultations

January 29, 2021

# భారత్-బంగ్లాదేశ్ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

జనవరి 29, 2021

1. భారత్ మరియు బంగ్లాదేశ్ తమ విదేశాంగ కార్యాలయ సంప్రదింపులను (ఎఫ్ఓసీ) 29 జనవరి 2021న న్యూఢిల్లీలో జరిపాయి. భారత్ తరఫున విదేశాంగ కార్యదర్శి శ్రీ హర్ష్ వర్ధన్ శ్రింగ్లా, బంగ్లాదేశ్ పక్షానికి ఆ దేశ విదేశాంగ కార్యదర్శి అంబాసిడర్ మసూద్ బిన్ మోమెన్ ఈ సమావేశానికి సహ సారథ్యం వహించారు.

2. బంగ్లాదేశ్ విదేశాంగ కార్యదర్శితో పాటు బంగ్లాదేశ్ హై కమిషనర్ గౌరవనీయ శ్రీ మహమ్మద్ ఇమ్రాన్, సెక్రటరీ (తూర్పు) అంబాసిడర్ మష్ఫీ షామ్స్ మరియు విదేశీ వ్యవహారాలు, వాణిజ్యం, నీటి వనరుల మంత్రిత్వ శాఖలకు చెందిన ప్రతినిధులు కూడా హాజరయ్యారు. అలాగే భారతీయ ప్రతినిధి బృందంలో విదేశీ వ్యవహారాలు, హోమ్ వ్యవహారాలు, వాణిజ్యం మరియు పరిశ్రమలు, జల శక్తి ఇంకా ఆర్థిక మంత్రిత్వ శాఖలకు చెందిన ప్రతినిధులు ఉన్నారు.

3. కోవిడ్-19 సహకారం, వాణిజ్యం, కనెక్టివిటీ, అభివృద్ధి భాగస్వామ్యం, విద్యుత్, ఇంధనం మరియు నీటి వనరులు, ప్రాంతీయ మరియు బహుళపక్ష సహకారం అదేవిధంగా సరిహద్దు నిర్వహణ మరియు భద్రత, రక్షణ సహకారం సహా ద్వైపాక్షిక సంబంధాల్లో సాధించిన పురోగతిని ఇరుపక్షాలు సమగ్రంగా సమీక్షించాయి. 2021 మార్చిలో భారత్ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ జరపనున్న ఢాకా పర్యటనకు సంబంధించిన సన్నాహాలపై కూడా చర్చల్లో ప్రధానంగా దృష్టి సారించారు. అలాగే ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు నెలకొని 50 వార్షిక స్మారకోత్సవానికి సంబంధించిన కార్యక్రమాల గురించి కూడా చర్చించారు.

4. భారత్ తన 'పొరుగుకు తొలి ప్రాధాన్యం' పాలసీని దృష్టిలోపెట్టుకొని బంగ్లాదేశ్‌కు 20 లక్షల డోసుల కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను బహుమతిగా ఇవ్వడం సహా కోవిడ్-19 సంబంధిత అంశాలపై సన్నిహిత సహకారాన్ని ఇరు పక్షాలు నొక్కిచెప్పడంతో పాటు కొనియాడాయి.

5. బంగ్లాదేశ్ విముక్తికి 50వ వార్షికోత్సవం అలాగే, ద్వైపాక్షిక సంబంధాలకు 50 ఏళ్లు పూర్తవడం, అదేవిధంగా బంగబంధు షేక్ ముజీబుర్ రెహ్మాన్ శత జయంతి నేపథ్యంలో 2021 ఏడాదికి గల ప్రాధాన్యతను ఇరుపక్షాలు ఉద్ఘాటిస్తూ, ఈ వార్షికోత్సవాలను ఉమ్మడిగా జరిపేందుకు ప్రస్తుతం కొనసాగుతున్న సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని నిర్ణయించాయి. ఈ నేపథ్యంలో 2021 భారత్ రిపబ్లిక్ డే పరేడ్‌లో బంగ్లాదేశ్‌కు చెందిన త్రివిధ దళాల మార్చింగ్ కంటింజెంట్ పాల్గొనడాన్ని ఇరు పక్షాలు కొనియాడాయి. 1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం సమయంలో భారతీయ మరియు బంగ్లాదేశ్ దళాలు అలాగే ప్రజల పోరాటం ఇంకా త్యాగాల గురించి ఇరు దేశాల్లోని ప్రస్తుత తరాలు గుర్తుంచుకోవడంలో ఈ కార్యక్రమం కీలక ప్రాధాన్యం కలిగి ఉందని ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి.

6. కోవిడ్-19 పరిస్థితుల్లో సైతం ద్వైపాక్షిక సంప్రదింపులు తరచుగా జరగడం, స్థిరంగా కొనసాగడం పట్ల ఎఫ్ఓసీ సంతృప్తిని వ్యక్తం చేసింది. 17 డిసెంబర్ 2020న జరిగిన వర్చువల్ సదస్సు తర్వాత ఇటీవల ఇరు పక్షాలు జరిపిన సమావేశాలను ప్రతినిధి బృందాలు గుర్తుచేసుకున్నాయి. ఇందులో 22-26 డిసెంబర్ 2020న గువాహటిలో 51వ బీఎస్ఎఫ్ – బీజీబీ డైరెక్టర్ జనరల్ స్థాయి చర్చలు, 06 జనవరి 2021న ఉమ్మడి నదుల కమిషన్ సాంకేతిక స్థాయి సమావేశం, 12 జనవరి 2021న మొట్టమొదటి పోలీస్ అధిపతుల చర్చలు, అదేవిధంగా 23 జనవరి 2021న విద్యుత్ రంగంలో సహకారంపై సెక్రటరీ స్థాయి 19వ జాయింట్ స్టీరింగ్ కమిటీ సమావేశం ఉన్నాయి. దీంతోపాటు 28 జనవరి 2021న న్యూఢిల్లీలో భారత్-బంగ్లాదేశ్ 2వ దౌత్య చర్చలు జరిగాయి. కాగా, తదుపరి హోమ్ కార్యదర్శి స్థాయి చర్చలు, వాణిజ్య కార్యదర్శి స్థాయి చర్చలు అలాగే ఉమ్మడి నదుల కమిషన్ కార్యదర్శి స్థాయి సమావేశాలను 2021 మార్చిలో జరగనున్న సదస్సుకు ముందే నిర్వహించాలని కూడా ఇరు పక్షాలు అంగీకరించాయి.

7. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారం, అలాగే ప్రజా సంబంధాల్లో స్థిరమైన వృద్ధిని కొనసాగించేందుకు కూడా అంగీకారం కుదిరింది. దీనికి సంబంధించి, ఇరు దేశాల మధ్య అత్యవసర ప్రయాణాలకు వీలు కల్పించే ఎయిర్ ట్రావెల్ బబుల్ సదుపాయాన్ని పునరుద్ధరించడాన్ని ఇరు పక్షాలు ప్రస్తావిస్తూ, ఈ చర్యలను కొనియాడాయి.

8. ద్వైపాక్షిక అభివృద్ధి భాగస్వామ్యంలో రుణ సదుపాయాల కల్పన (లైన్స్ ఆఫ్ క్రెడిట్)ను మరింత వేగవంతంగా అమలు చేయడం యొక్క ప్రాధాన్యతను ఈ సందర్భంగా ఇరు పక్షాలు నొక్కిచెప్పాయి. 03 జనవరి 2021న జరిగిన మొట్టమొదటి సమావేశంలోనే ఉన్నత స్థాయి అభివృద్ధి భాగస్వామ్యం పర్యవేక్షణ యంత్రాంగాన్ని కార్యాచరణలోకి తీసుకురావడం పట్ల ఇరు పక్షాలు సంతృప్తిని వ్యక్తం చేశాయి. నిధుల వినియోగాన్ని మరింత పెంచడం, అలాగే అనుమతుల ప్రక్రియలను క్రమబద్ధీకరించడం మరియు వేగవంతం చేయాల్సిన ఆవశ్యకతను వారు నొక్కిచెప్పారు.

9. న్యూఢిల్లీలో బస సందర్భంగా అంబాసిడర్ మసూద్ బిన్ మోమెన్, ప్రస్తుతం విజ్ఞాన్ భవన్‌లో ప్రదర్శిస్తున్న బంగబంధు – బాపు డిజిటల్ ఎగ్జిబిషన్‌ను సందర్శించనున్నారు. అలాగే, సుష్మా స్వరాజ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారిన్ సర్వీస్‌లోని ఇండియన్ ఫారిన్ సర్వీస్ శిక్షణార్థుల (ట్రెయినీలు)తో సంభాషించనున్నారు.

**న్యూఢిల్లీ**

**జనవరి 29, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.